

కూలదోసినవి మరిచారా..

వీరరాఘవులునాయుడు విగ్రహాన్ని తొలగించడంపై గోల చేస్తున్న టీడీపీ, తమ హయాంలో చేసిన విధ్వంసాన్ని మరిచిందా..?

- 8లో



ఎమ్మెల్యేను అడ్డుకునే కుట్ర భగ్నం

పూతలపట్టు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులు చేసిన కుట్రను పోలీసులు పటాపంచలు చేశారు.

- 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	26
తిరుపతి	36	27
తిరుమల	31	22
గూడూరు	38	28
నగరి	36	27

న్యూస్‌రీల్

కేజీబీవీ పోస్టుల భర్తీకి డెమో తరగతులు



డెమో తరగతుల్లో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయ అభ్యర్థిని

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ పాఠశాలల్లో పలు పోస్టుల భర్తీకి డెమో తరగతులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం డెమో క్లాస్ నిర్వహించారు. ఇటీవల సర్టిఫికెట్ల దరఖాస్తులు పూర్తి చేసుకున్న అభ్యర్థుల నైపుణ్యాలను డెమో తరగతుల ద్వారా తెలుసుకున్నారు. 270 మందికి గాను 160 మందికి డెమో తరగతులు నిర్వహించారు. మిగిలిన అభ్యర్థులకు శుక్రవారం డెమో నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియను డీఈవో విజయేంద్రరావు, సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణారెడ్డి పర్యవేక్షించగా, సెక్టోరల్ అధికారులు సుజాత, అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

3న ఆషాఢ పౌర్ణమి వేడుకలు

కాణిపాకం(యాదమరి): కాణిపాకంలోని మణికంఠేశ్వర స్వామి ఆలయంలో జూలై 3న సోమవారం ఆషాఢ పౌర్ణమి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. ఆలయంలో శాకాంబరిగా స్వామివారిని అలంకరించనున్నట్లు వివరించారు.

చెస్ పోటీలకు అనూహ్య స్పందన



చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పుంగనూరు: పట్టణంలోని కొత్తయిండ్లు హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన చెస్ పోటీలకు అనూహ్య స్పందన లభించింది. గురుకులం ఇంటర్‌క్లబ్ ప్రొఫెషనల్ చెస్ టోర్నమెంట్ నిర్వాహకుడు మణికంఠ ఆధ్వర్యంలో గత వారం జెడ్పీ హైస్కూల్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మరో 8 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మణికంఠ మాట్లాడుతూ జూలై 2న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పుంగనూరు నుంచి 14 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుబ్రమణ్యం, టీచర్లు పాల్గొన్నారు.

పసిడి పంట

కరువు నేలలో స్వర్ణకాంతులు విరబూయనున్నాయి. ఐదు దశాబ్దాల క్రితం మూతబడిన బంగారు ముడిఖనిజం ప్రాజెక్టు మళ్లీ ప్రారంభించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. మరో రెండేళ్లలో పట్టాలెక్కనున్న ఈ ప్రాజెక్టుతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి. చినుకుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు, పైసా ఆదాయ వనరులు లేని పంచాయతీలకు సమృద్ధిగా నిధులు సమకూరనున్నాయి. కరువుకు మారుపేరుగా నిలిచే కుప్పం పేరు దేశం నలుమూలలా మార్మోగనుంది.

- చిత్తూరు జిల్లా కుప్పంలో బంగారం నిక్షేపాలు
- చిగరగుంట, బిసానత్తంలో 18 లక్షల టన్నుల బంగారం
- ఖనిజ ఉత్పత్తికి ముందుకు వచ్చిన ఎన్‌ఎండీసీ సంస్థ
- రూ.500 కోట్లతో బంగారం గనుల తవ్వకాలు



చిగరగుంటలోని బంగారు గనుల ప్రాంతం



నా పేరు నారాయణప్ప. మా ఊరు సంగనపల్లె. గతంలో చిగరగుంట అటవీ ప్రాంతంలోని బంగారు గనుల్లో నాలుగేళ్లు పనిచేశా. తర్వాత 2001లో గనులు మూతపడ్డాయి. అప్పటి నుంచి ఉపాధిలేక అష్టకష్టాలు పడుతున్నా. ఇప్పుడు సీఎం జగనన్న వల్ల మళ్లీ బంగారు గనులు ప్రారంభిస్తారని చెబుతున్నారు. త్వరగా ప్రారంభిస్తే ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



మాది సంగనపల్లె. నా పేరు గవస్కర్‌రాజు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఆయన నియోజకవర్గంలో బంగారు గనులు ఉన్నా కూడా పట్టించుకోలేదు. అవి మూతపడుతున్నా చేతులుముడుచుకుని కూర్చున్నారు. ఇప్పుడు జగనన్న హయాంలో బంగారు గనుల తవ్వకాలకు సర్వేలు చేస్తున్నారు. గనులు ప్రారంభిస్తే మూడువేల మందికిపైగా ఉపాధి లభిస్తుంది.

ఏపీ నెట్‌వర్క్

అంధ్రప్రదేశ్‌లో బంగారం పంట పండనుంది. చిత్తూరు జిల్లా కుప్పం పరిధిలోని గుడుపల్లి మండలం చిగరగుంట, బిసానత్తం అటవీప్రాంతంలో మాత్రమే 18 లక్షల టన్నులకు పైగా బంగారం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆ నిక్షేపాలను వెలికి తీసేందుకు ఎన్‌ఎండీసీ సంస్థ ముందుకొచ్చింది. కర్ణాటక రాష్ట్రంలోని కేజీఎఫ్‌లో బంగారు గనులు కరిగిపోవడంతో.. కొత్త గనుల కోసం అన్వేషణ సాగుతోంది. భారత్ గోల్డ్ మైన్స్ చేపట్టిన సర్వేలో చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలోని సంగనపల్లె, ఓఎన్‌కొత్తూరు పంచాయతీల పరిధిలోని చిగరగుంట, బిసానత్తం, పెద్దపర్తిగుంట, సంగనపల్లి, బూరుగులపల్లి, చిన్నగొల్లపల్లి, అత్తినత్తం గ్రామాల పరిధిలో బంగారం ఖనిజ నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు.

55 ఏళ్ల క్రితమే ప్రారంభం

1968 నుంచి గుడుపల్లి మండల పరిధిలోని ఏడు గ్రామాల్లో తవ్వకాలు ప్రారంభించారు. ముఖ్యంగా బిసానత్తం గనిని, 1978లో చిగురుకుంట గనిని ఎంఈసీఎల్ సంస్థ ప్రారంభించింది. ఈ సంస్థ పదేళ్ల పాటు ఖనిజాన్ని వెలికి తీసి కేజీఎఫ్ (కోలార్ గోల్డ్ ఫీల్డ్)లోని బీజీ ఎంఎల్ (భారత్ గోల్డ్ మైనింగ్ లిమిటెడ్)కు అందజేస్తూ వచ్చింది. కాలక్రమేణా ఎంఈసీఎల్ సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోవడంతో గనులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీజీఎంఎల్ 1982లో కొనుగోలు చేసింది. అప్పటి నుంచి 2001 జనవరి 15 వరకు బంగారు ముడి ఖనిజం వెలికి తీసే పనిని చేపట్టింది. బీజీఎంఎల్ సంస్థ ఈ గనుల తవ్వకం ద్వారా మంచి లాభాలు గడించింది. అయితే, కేజీఎఫ్‌లో ఇదే సంస్థ నిర్వహిస్తున్న ఛాంపియన్ గనిలో నష్టాలు రావడంతో పాటు చిగరుకుంట, బిసానత్తం గనుల్లోనూ కొందరు తప్పుడు లెక్కలు చూపి అవినీతికి పాల్పడడంతో లాక్‌అవుట్ చేశారు. దీంతో బంగారు గనుల తవ్వకాలనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న కార్మికులు వీధినపడ్డారు. అప్పట్లో కుప్పం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నా కార్మికుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదు. లాక్ అవుట్ తర్వాత దాదాపు 400 మంది ఉద్యోగులు కోర్టుకు వెళ్లి పెన్షన్లు సాధించుకున్నారు.



పెద్ద చెరువుతో పెనుముప్పు

చిగరగుంట బంగారు గనికి ఆనుకుని టీడీపీ హయాంలో పెద్ద చెరువు నిర్మించారు. దీనివల్ల పెద్దగా ప్రయోజనం లేదు. గుడిపల్లె మండలంలోని ఓన్‌కొత్తూరు పంచాయతీ పరిధిలోని 50 ఎకరాలకు మాత్రమే నీరందుతోంది. మిగిలిన నీరు తమిళనాడుకు వెళ్తుంది. ఎప్పుడూ ఈ ప్రాజెక్టులో నీళ్ల ఉండడంతో గనుల తవ్వకానికి ఆటంకం ఏర్పడింది. అప్పటి పాలకులకు మొత్తుకున్నా వినిపించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. తమ్ముళ్ల జేబులు నింపుకునేందుకు ప్రాజెక్టు నిర్మించారని స్థానికులు విమర్శిస్తున్నారు.

సీఎం జగన్ ప్రత్యేక చొరవ

చిగరకుంట బంగారు గనుల తవ్వకాలను తిరిగి చేపట్టేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. గనుల తవ్వకాలు ప్రారంభిస్తే స్థానికులకు ఉపాధితో పాటు పంచాయతీలకు ఆదాయం రానుంది. గనులు లాక్ అవుట్ చేసే నాటికి 1,500 మంది కార్మికులు, సిబ్బంది పని చేసేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిగురుకుంట, బిసానత్తం ప్రాంతాల్లో గనులు సాగాలంటే 3 వేల మంది సిబ్బంది కావాల్సి ఉంటుంది. వీరిలో 1,500 గని కార్మికులు మరో 1,500 మంది నిపుణులు, ఉద్యోగులు కావాల్సి ఉంటుంది. దీంతో స్థానికులకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.

18 లక్షల టన్నుల లక్ష్యం

చిత్తూరు జిల్లాలో బంగారు ఖనిజం తవ్వకాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్‌ఎండీసీ లిమిటెడ్ సిద్ధమవుతోంది. మొదటి విడతలో దీనిపై రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. గుడుపల్లె మండలంలోని చిగరగుంట, బిసానత్తం బంగారం గనుల్లో 18 లక్షల టన్నుల బంగారం ఖనిజం ఉన్నట్లు ఎన్‌ఎండీసీ అంచనా వేసింది. ఒక్కో టన్ను ఖనిజం నుంచి ఐదు గ్రాములకు పైగానే బంగారం లభిస్తుందని ఎన్‌ఎండీసీ లిమిటెడ్ భావిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మైనింగ్ లీజు తీసుకుని, పర్యావరణ అనుమతి సాధించి, ఇతరత్రా అనుమతులన్నీ తీసుకొని రెండేళ్లలో తవ్వకాలు ప్రారంభించాలని భావిస్తోంది. ఈ మొత్తం అనుమతుల ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి ఒక కన్సల్టింగ్ సంస్థను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఎన్‌ఎండీసీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వజ్రాల గని నిర్వహిస్తోంది. ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఇనుప ఖనిజాన్ని తవ్వి తీస్తోంది.



బంగారు కొండ వివరాలు

అటవీ ప్రాంతం:	విస్తీర్ణం ఎకరాల్లో
చిగరగుంట (మల్లప్ప కొండ)	640

బంగారు నిక్షేపాలు ఉన్న ప్రాంతాలు: సంగనపల్లె, ఓఎన్‌కొత్తూరు పంచాయతీలు

వెలికితీసే బంగారం మొత్తం: 18 లక్షల టన్నులు

టన్నుకు లభించే బంగారం: 5.5 గ్రాములు

తవ్వకాలు ప్రారంభించే సంస్థ: ఎన్‌ఎండీసీ లిమిటెడ్

ప్రత్యక్ష, పరోక్షంగా లభించే ఉద్యోగాలు : 3 వేలు

టన్నుకు 5.5 గ్రాముల బంగారం



బంగారాన్ని బయటకు తీసుకొచ్చే మార్గం

చిగరకుంట, బిసానత్తంలో 640 ఎకరాల విస్తీర్ణంలో బంగారం ముడిఖనిజం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక టన్ను ముడిపదార్థం నుంచి 5.5 గ్రాముల బంగారం లభిస్తుందని అంచనా. గనుల ప్రదేశంలోనే బంగారు శుద్ధి ప్లాంట్‌కు ఎన్‌ఎండీసీ సంస్థ సన్నాహాలు చేసుకుంటోంది.

వినియోగంలోకి భారీ సామగ్రి



గనిలో శిథిలావస్థలో ఉన్న ట్యాంకర్

అక్కడ ఉన్న జనరేటర్లు, లిఫ్టులు, ట్యాంకర్లు, మోటార్లు తుప్పుపట్టాయి. గనులు ప్రారంభిస్తే అక్కడున్న పరికరాలు వినియోగంలోకి వచ్చి కోట్ల రూపాయలు ఆదాకానుంది. ఇక్కడ 8 సొరంగ మార్గాలు ఉండగా, రెండు బంగారు ముడిఖనిజం బయటకు తెచ్చేందుకు, మిగతా 6 కార్మికుల రాకపోకలు, వ్యర్థాలు వెలికితీతకు వినియోగించనున్నారు.

విగ్రహం సరే.. డెయిరీ మూత కథ మరిచారా?

- విగ్రహం మాటున డెయిరీకి ఆటంకం
- హెరిటేజ్ కోసం విజయ డెయిరీకి తాళం వేసింది బాబు
- పచ్చ పత్రికల అసత్య కథనాలపై అధికారుల ఖండన



టీడీపీ ప్రభుత్వ హయాంలో మూతబడి శిథిలావస్థలో ఉన్న చిత్తూరు విజయా డెయిరీ

చిత్తూరు అర్బన్: ఒకప్పుడు ఆసియాలోనే అతి పెద్ద రెండో సహకార పాల డెయిరీగా పేరుగాంచిన చిత్తూరు విజయా డెయిరీ ఎందుకు మూతబడింది? ఏ ప్రభుత్వ హయాంలో విజయా డెయిరీని మూయించారు? నాటి పాలకులు చేసిన తప్పిదాలు ఏంటి? డెయిరీ మూత వెనుక జరిగిన కుట్ర ఏంటి? ఈ ప్రశ్నలన్నింటికీ పచ్చ మీడియాకు సమాధానాలు తెలుసు. కానీ ఎక్కడా వాటిని ప్రస్తావించదు. కారణం.. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చంద్రబాబునాయుడు చేసిన కుట్ర. ఇది జగమెరిగిన సత్యం. అలాంటి డెయిరీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పునరుద్ధరిస్తుంటే 'పచ్చ మీడియా' ఓర్చుకోవడంలేదు. డెయిరీ ఎదుట ఉన్న వీరరాఘవులునాయుడు విగ్రహం పడేశారంటూ గోల చేస్తూ తప్పుడు కథనాలు వార్చి వడ్డిస్తోంది.

డెయిరీ మూసివేత కుట్రకు నాంది

చంద్రబాబు నాయుడు సహకార శాఖ మంత్రిగా పనిచేసే రోజుల్లో ఓసారి చిత్తూరు విజయా డెయిరీని సందర్శించారు. అప్పటికి రోజుకు 4 లక్షల లీటర్ల మేరకు పాల సేకరణ జరుగుతుండేది. డెయిరీలో ప్రత్యక్షంగా దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేస్తుంటే, పరోక్షంగా 2 లక్షలకు పైగా కార్మికులు విధులు నిర్వర్తించే వారు. చిత్తూరు విజయా పాల డెయిరీ నుంచి ఢిల్లీ, పూణే, బాంబే తదితర మహా నగరాలకు రోజుకు 2 లక్షల లీటర్ల మేరకు పాలను తరలించడం గమనించిన బాబు మదిలో ఓ కుట్ర పురుడుపోసుకుంది. అదే ఆయన మానస పుత్రిక హెరిటేజ్ పాల డెయిరీ స్థాపన. హెరిటేజ్‌ను స్థాపించాలంటే సహకార రంగంలో పాతుకుపోయిన విజయా పాల డెయిరీని మూయించాలని నిర్ణయించుకున్నారు. తనకు నమ్మిన బంటుగా ఉన్న చిత్తూరు టీడీపీ నేత దొరబాబునాయుడును విజయా పాల డెయిరీకి చైర్మన్‌గా నియమించుకున్నారు. మరో కుడిభుజం జీవరత్నం నాయుడును మేనేజర్‌గా నియమించుకుని విజయా డెయిరీకి వచ్చే పాలను తన డెయిరీకు మళ్లించుకున్నారు. విజయా డెయిరీలో పాల పౌడర్, నెయ్యి లాంటి పదార్థాలు అమ్ముడుపోవడం లేదంటూ, భారీ నిల్వలను ఉంచేశారు. విజయా డెయిరీకి పాల సేకరణ ఎక్కువగా ఉందంటూ వారానికి రెండు రోజులు చొప్పున మిల్క్ హాలిడేను ప్రకటించారు. రైతులకు క్రమంగా పాల ధరలను తగ్గిస్తూ, ఇదే సమయంలో హెరిటేజ్‌లో 20 పైసలు అదనంగా ఇస్తామని ఆశ చూపించి పాలను మళ్లించుకున్నాడు. ఆఖరికి డెయిరీలో భారీ నష్టాలు చూపించి 2002 ఆగస్టు 31వ తేదీన లాకౌట్ ప్రకటించి పూర్తిగా డెయిరీని మూసివేశారు. ఆ సమయంలో డెయిరీ చైర్మన్‌గా ఉన్న దొరబాబు నాయుడు పూర్తిగా చంద్రబాబు నాయుడి కుట్రలకు తోడ్పాటు అందించారు. విజయా పాల డెయిరీపై ఆధారపడ్డ లక్షలాది మంది రైతులను, డెయిరీలో పనిచేస్తున్న వందలాది కుటుంబాలను రోడ్డున పడేశారు.

పచ్చ మీడియా దాచిన చరిత్ర

1969లో సహకార కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు విజయా డెయిరీని ప్రారంభించారు. అప్పట్లో రోజుకు 3 వేల లీటర్లు పాలు సేకరించేవారు. ఈ పాలను చిత్తూరు, తిరుపతి నగరాల్లో విక్రయించేవారు. 1977–78 నుంచి తిరుమల శ్రీవారికి అభిషేకానికి కూడా విజయా డెయిరీ పాలను సరఫరా చేసేవారు. తిరుమలలోని పలు హోటళ్లు, క్యాంటీన్లకు సైతం ఇక్కడి నుంచి పాలు వెళ్లేవి. 1980లో పాలకోవా, రోస్‌మిల్క్ తయారు చేసే యూనిట్లను ఏర్పాటు చేశారు. అప్పటికీ రోజుకు 50 వేల లీటర్ల పాలసేకరణ జరిగేది. కాల క్రమేణా తిరుమలకు నెలకు రూ.కోటి మేరకు నెయ్యి సరఫరా చేయడంతో పాటు, పాల కోవా, రోస్ మిల్క్ విక్రయాలను చిత్తూరు, తిరుపతి, తిరుమలలో పుంజుకున్నాయి. విజయా డెయిరీ నుంచి తయారుచేసిన పాల పౌడర్‌ను మిలిటరీ క్యాంటీన్లకు తరలించేవారు. రోజు రోజుకూ విజయా డెయిరీకి పాలసేకరణ సామర్థ్యం పెరగడంతో జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల పాడి రైతు కుటుంబాలు రోజుకు దాదాపు 4 లక్షల లీటర్ల మేరకు పాలను సరఫరా చేసేవి. గ్రామాల్లో పాడి రైతులతో కూడిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఏర్పాటు చేసి, 850 గ్రామాల్లో పాల ఉత్పత్తి దారుల సంఘం కింద పాల సేకరణ భవనాలను నిర్మించారు.

విగ్రహాన్ని భద్రంగా ఉంచాం..



ప్రభుత్వం విజయ డెయిరీని పునఃప్రారంభించనున్న నేపథ్యంలో గేటు ముందు దారిలో అడ్డుగా ఉన్న వీర రాఘవులు నాయుడు విగ్రహాన్ని జాగ్రత్తగా తీసి భద్రపరిచామని నగర కమిషనర్ అరుణ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా తీసిన విగ్రహ ఫొటోలను చూపించారు. విగ్రహాన్ని ఎక్కడా పడేయలేదని స్పష్టం చేశారు.

ఇపుడు డెయిరీ తెరుస్తుంటే..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంకల్పించారు. ఇందులో భాగంగా శిథిలావస్థలో ఉన్న విజయా డెయిరీని పునరుద్ధరించే క్రమంలో స్థలాన్ని అమూల్ సంస్థకు 99 ఏళ్లపాటు లీజుకు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి పాలను సేకరించి గిట్టుబాటు ధర కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంలో అన్ని వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. వచ్చేనెల 4వ తేదీన చిత్తూరులో డెయిరీ పునఃప్రారంభానికి సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి భూమి పూజ చేయనున్నారు. భవన నిర్మాణాలు, యంత్ర పరికరాలు డెయిరీ లోపలకు వెళ్లాల్సి ఉండగా ఇక్కడ అడ్డుగా రాయలసీమ అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ వీరరాఘవులునాయుడు విగ్రహాన్ని జాగ్రత్తగా తీసి ఓ ప్రదేశంలో భద్రపరిచారు. పాల డెయిరీని పునఃప్రారంభించడాన్ని జీర్ణించుకోలేని పచ్చ మీడియా ఓ వర్గాన్ని రెచ్చగొట్టేలా వీరరాఘవులునాయుడు విగ్రహాన్ని తొలగించారంటూ, అమూల్ డెయిరీకి స్థలాన్ని కట్టబెట్టారంటూ కథనాలు ప్రచురించింది. డెయిరీ మాస్టర్ ప్లాన్ ప్రకారం వీరరాఘవులునాయుడు విగ్రహానికి సముచిత స్థానం కల్పిస్తామని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ ఇప్పటికే స్పష్టం చేశారు. విగ్రహాన్ని పడేశామని, మూలనచుట్టి ఎక్కడికో తరలించారంటూ వచ్చిన కథనాలను ఆమె ఖండించారు. మరో వైపు డెయిరీని మూయించిన దొరబాబు నాయుడు.. చిత్తూరు కలెక్టర్‌ను కలిసి డెయిరీ ఎదుట వీర రాఘవులు నాయుడు విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని వినతిపత్రం ఇవ్వడం ఈ ఘటనలో కొస మెరుపు.

4న చిత్తూరుకు సీఎం రాక



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం

సాక్షి, చిత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూలై 4వ తేదీన చిత్తూరు రానున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో చిత్తూరు పరిధిలోని చీలాపల్లి క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సీఎంసీ) ఆస్పత్రి ఆవరణకు చేరుకుంటారు. అక్కడ 300 పడకల ఆస్పత్రికి భూమి పూజ చేస్తారు. అనంతరం విజయా డెయిరీ వద్ద అమూల్ సంస్థ ఏర్పాటు చేసే నూతన యూనిట్‌కు భూమి పూజ చేయనున్నారు. ప్రశాంత్ నగర్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. ఈ నేపథ్యంలో గురువారం ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, సీఎం పర్యటనల సలహాదారు తలశిల రఘురాం, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. అనంతరం సీఎం పర్యటన విజయవంతం చేయడం కోసం సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటన తుది వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.



క్లుప్తంగా

విద్యుత్ షాక్‌తో నెమలి మృతి



గంగవరం: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై వాలిన నెమలి ఒక్కసారిగా షాక్‌తో మృతి చెందిన ఘటన మండలంలో గురువారం వెలుగుచూసింది. స్థానికుల కథనం మేరకు మండలంలోని గంగవరం పంచాయతీ వి.రామాపురం గ్రామం పరిసరాల్లో దాదాపు 5 నెమళ్లు సంచరిస్తుంటాయి. ఇవి అప్పుడప్పుడు గ్రామంలో ఆహారం కోసం వస్తుంటాయి. ఈ క్రమంలో గురునాథనాయుడు పొలం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై వాలిన నెమలికి ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగిలాయి. షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. రైతు జరిగిన అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు.

కూలదోసినవి మరిచారా తమ్ముళ్లూ?

చిత్తూరు అర్బన్: నగరంలోని విజయా డెయిరీ ఎదుట ఉన్న వీర రాఘువులు నాయుడు విగ్రహాన్ని తీయడం దారుణమంటూ గురువారం టీడీపీ నేతలు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అమూల్ డెయిరీ మాస్టర్ ప్లాన్ ప్రకారం విగ్రహాన్ని ఎక్కడ పెట్టాలో నిర్ణయిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. కానీ ఇదే టీడీపీ నేతలు అధికారంలో ఉన్నపుడు చిత్తూరులో చేసిన విధ్వంసం మరచినట్లు ఉన్నారు. వాటిని ఓసారి సింహావలోకనం చేసుకుంటే...



"అప్పుడు చిత్తూరు నడిబొడ్డున 15 అడుగుల ఎత్తులో ఉన్న గాంధీ విగ్రహాన్ని ఇలా ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేసింది ఇప్పుడు మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నేతలే. అధికారం చేతిలో ఉందికదా అంటూ 2017 జనవరి 24న అర్ధరాత్రి ఇలా జేసీబీలు, ప్రొక్లయినర్లతో విగ్రహాన్ని కూల్చి చెత్తకుప్పలో పడేశారు."



"పోలీస్ స్టేషన్ అనేది నలుగురికీ కనిపించే ప్రదేశంలో ఉంటే తప్పు చేసే వ్యక్తి కూడా భయపడతాడు. అలాంటి ప్రదేశంలో కొన్ని సంవత్సరాలు ఉన్న వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను 2017 ఫిబ్రవరిలో అర్ధరాత్రి నాటి టీడీపీ ప్రజాప్రతినిధులు కూల్చి పడేశారు." ఇప్పుడు వీళ్లు మారుమూలన ఉన్న విగ్రహాన్ని తొలగిస్తే నానాయాగీ చేయడం విడ్డూరం కాక మరేమిటో.

అనుమతి లేకుండా ధర్నా

రామకుప్పం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా అనుమతి లేకుండా ధర్నా చేసి, వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించిన 45 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. కొంతమంది టీడీపీ నేతలు, కార్యకర్తలు బుధవారం గుమికూడి పోలీస్‌స్టేషన్ ఎదురుగా ధర్నా చేసి, పోలీసు విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ మణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



బంగారం :	
24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,000
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,380
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.71,000
రిటైల్ వెండి గ్రాము	రూ.73.00

దళితులకు ఎర వేస్తున్న చంద్రబాబు



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

కార్వేటినగరం: అంబేడ్కర్ విగ్రహాల పేరుతో దళితులకు చంద్రబాబు ఎర వేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి విమర్శించారు. మండల పరిధిలోని ఎస్.ఆర్ కండ్రిగలో గురువారం ఉప ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ అధికారం కోసం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుని, తరువాత అవమానించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ద్రోహి అయిన చంద్రబాబు అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామంటూ ధృతరాష్ట్రుడి ప్రేమ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, చింతమనేని ప్రభాకర్ రాక్షస వర్గానికి చెందిన వారని ఆరోపించారు. అలాంటి వారిని ప్రోత్సహిస్తున్న చంద్రాబాబుకు దళితులే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ చేపడుతున్న అభివృద్ధే మంత్రులు, ఎమ్మెల్యేలను విజయతీరాలకు చేరుస్తుందని చెప్పారు. రంగాను చంద్రబాబు కిరాయి రౌడీలతో హత్య చేసిన విషయాన్ని పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని, ముద్రగడ పద్మనాభంపై అక్రమ కేసులు పెట్టిన చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీలో ఒక్క ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఎమ్మెల్యే అయినా ఉన్నారా? అంతా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే ఉన్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఎప్పుడైనా, ఎక్కడైనా ఒక్క పేదవాడికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినట్లు నిరూపించుకోవాలని సవాల్‌విసిరారు. బక్రీద్ వేడుకలను పురస్కరించుకుని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేను అడ్డుకునే కుట్ర భగ్నం



తెల్లగుండ్లపల్లెలో పోలీసుల బృందంతో బందోబస్తు

తవణంపల్లె: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్లగుండ్లపల్లె పంచాయతీలో గురువారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు పర్యటించారు. ఈ క్రమంలో తెల్లగుండ్లపల్లెలో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకోవాలని కుట్ర పన్నారు. వీధుల్లో, బస్సుషెల్టర్‌లో, కరెంటు స్తంభాలకు టీడీపీ బ్యానర్లు, పోస్టర్లు అతికించారు. ఈ విషయం తెలుసుకొన్న ఎస్ఐ సుధాకర్‌రెడ్డి వెంటనే అప్రమత్తమయ్యారు. తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరకుని టీడీపీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేశారు. ఏర్పాటు చేసిన బ్యానర్లు, పోస్టర్లను స్వచ్ఛందంగా తక్షణమే తొలగించాలని హెచ్చరించారు. దీంతో టీడీపీ శ్రేణులు, పంచాయతీ సిబ్బంది బ్యానర్లు, పోస్టర్లను తొలగించారు. తర్వాత వారి ఇళ్ల దగ్గర జెండాలను ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానికులతో కలసి దిగ్విజయంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

యువకుడికి జైలుశిక్ష



నిందితుడు సతీష్‌తో పోలీసులు

చౌడేపల్లె: ద్విచక్రవాహనాల చోరీ కేసులో యువకుడికి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. చౌడేపల్లె మండలం దుర్గసముద్రానికి చెందిన రేగంటి సతీష్ గత యేడాది డిసెంబరు, 2023 జనవరిలో వరుసగా 4 బైక్‌లను చోరీ చేశారు. ఫిర్యాదు మేరకు తమ దైనశైలిలో పోలీసులు విచారణ చేసి సతీష్‌ని నిందితుడిగా నిర్ధారించారు. కేసును విచారించిన పుంగనూరు జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ నిందితుడుకి 4 నెలల 23 రోజులపాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పిచ్చారు. కేసును ఏపీపీ రామకృష్ణ వాదించారని ఎస్ఐ పేర్కొన్నారు.

సమాచారం ఇవ్వకుండానే ఇల్లు కూల్చివేత

రొంపిచెర్ల:సమాచారం ఇవ్వకుండానే తమ ఇంటిని కూల్చి వేశారని బాధితురాలు మునిరాజమ్మ తెలిపారు. పీలేరు–రంగంపేట జాతీయ రహదారి పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ రొంపిచెర్ల క్రాస్ రోడ్డులోని మునిరాజమ్మ ఇంటిని కూల్చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వం ఇంటి ముందు రోడ్డుకు పోతున్న ఖాళీ స్థలానికి మాత్రమే పరిహారం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అప్పుటికప్పుడు మార్కింగ్ ఇచ్చి, తాను ఇంట్లో లేనప్పుడు కూల్చి వేశారని విలపించారు. అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.



కాంట్రాక్టర్ కూల్చివేసిన ఇల్లు

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

చిత్తూరు అర్బన్ : నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, మురకంబట్టులో మునివేలన్ సిమెంట్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈయన భార్య నిర్మల(45) మురకంబట్టు వద్ద రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ మహిళను స్థానికులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ మేరకు తాలూకా ఎస్ఐ ఉమామహేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

Sangam COFFEE EXPRESS
WANTED STAFF for Chittoor & Tirupati Districts
MANAGERS, SALES Boys & Girls
SERVICE Boys & Girls
Salary Rs.9000 to 12000/- (8 H.Duty)
Interested can contact
Call : 8886 829 999
Need Staff for following outlets
1. Kongareddi Palli - Near Chittoor EYE Hospital
2. Chittoor - Greamspet - Besides Durgamma Temple
3. Sankranti Palli - 8 KM from Chittoor towards Palamaner
5. Near Naraharipet Check Post - Chittoor - Vellore Road
6. Near Gadanki Toll Plaza - On Chittoor- Tirupati Highway
ఆసక్తిగలవారు ఉ. 9.00 నుండి 5.00 మధ్య నేరుగా వచ్చి సంప్రదించండి
@ SANKRANTI PALLI OFFICE
you can also mail us : kkmfoods@yahoo.com

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 16 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 71,615 మంది స్వామివారిని దర్శించుకోగా.. 30,219 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి హుండీలో రూ.3.68 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 15 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

తిరుపతి అర్బన్: పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైలోని అరుణాచలంకు జూలై 2, 3 తేదీల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్టు మంగళం ఆర్టీసీ డిపో మేనేజర్ కేసీజీ భాస్కర్ తెలిపారు. 20 సాధారణ బస్సులతోపాటు ఏసీ బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణికులకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని చెప్పారు.

ఆర్టీసీలో 40 ఆన్‌కాల్ డ్రైవర్ ఉద్యోగాలు

తిరుపతి అర్బన్: ఆర్టీసీలో ఆన్‌కాల్ డ్రైవర్ (రోజువారీ వేతనం ప్రాతిపదికన) ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు డీపీటీఓ తిమ్మాడి చెంగల్‌రెడ్డి తెలిపారు. అవసరాన్ని బట్టి ఆయా డిపోల్లో భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. శ్రీకాళహస్తి డిపోలో 40 మంది అవసరమని, ఆసక్తి గలవారు శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజవర్ధన్ రెడ్డి (9959225673), జిల్లా ప్రజాసమాచార అధికారి ఎం.పార్థసారథి (9959225669)ని సంప్రదించాలని కోరారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది 18 నెలలు పూర్తయిన వారు అర్హులన్నారు.

కల్యాణ వెంకన్న వేద పాఠశాలకు టీటీడీ సహకారం





స్నాతకోత్సవంలో పాల్గొన్న వేద విద్యార్థులు, కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు యోగ్యతా పత్రాలను అందిస్తున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

- వేద పరిరక్షణలో చెవిరెడ్డి దంపతుల కృషి అభినందనీయం
- టీటీడీ ఈఓ ధర్మారెడ్డి
- ఏడాదిన్నరలో ప్రపంచంలోనే అతిపెద్ద వేద పాఠశాల
- ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- వేడుకగా కల్యాణ వెంకన్న వేద పాఠశాల మొదటి స్నాతకోత్సవం
- కోర్సు పూర్తి చేసిన ఒక్కొక్క విద్యార్థికి రూ.3 లక్షల నగదు, వెండి డాలరు, యోగ్యతాపత్రం

తిరుపతి రూరల్: వేద పరిరక్షణలో భాగంగా పెద్ద సంఖ్యలో వేద విద్యను అభ్యసిస్తున్న తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వేద పాఠశాలకు టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తుందని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తెలిపారు. తుమ్మలగుంటలోని ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీకళ్యాణ వేంకటేశ్వర వేద పాఠశాల మొదటి స్నాతకోత్సవం గురువారం అంగరంగ వైభవంగా సాగింది. ఈవేడుకకు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 8 సంవత్సరాల పాటు శుక్ల, యజుర్వేదం విద్యను అభ్యసించిన విద్యార్థులకు యోగ్యతా పత్రాలను అందజేశారు. చెవిరెడ్డి సొంత నిధులతో ఒక్కొక్క విద్యార్థికి రూ.3 లక్షల నగదు, 10 గ్రాములు వెండి డాలరును బహూకరించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ వేదవిద్య పరిరక్షణ బాధ్యత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు తీసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. వేద పాఠశాల నిర్వహణ చాలా కష్టతరమైనదని, అయినా చెవిరెడ్డి దంపతులు వేద పాఠశాల నిర్వహణకు సంకల్పించడం అభినందనీయమని కొనియాడారు. నేటి కాలంలో చెవిరెడ్డి వంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. ఏ పని అయినా ముందుండి కష్టపడి ఇలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగే వ్యక్తులను తన 58 ఏళ్ల కాలంలో ఎక్కడా చూడలేదన్నారు. నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన వేద పాఠశాలను నేడు 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సంకల్పించడం శుభ పరిణామమన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, స్వామిపై చెవిరెడ్డికి ఉన్న అపారమైన నమ్మకంతో వేద పాఠశాల విజయవంతంగా అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. టీటీడీ తరఫున తుమ్మలగుంట వేద పాఠశాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

శ్రీవారి కటాక్షంతోనే వేద పాఠశాల

తుమ్మలగుంట శ్రీకళ్యాణ వేంకటేశ్వర వేద పాఠశాల నిర్వహణ దైవ సంకల్పమని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ గ్రామంలో అయితే భగవంతుడికి మూడు పూటలా నైవేద్యం పెడతారో.. ఆ గ్రామంలో ప్రజలకు ఆహార కొరత ఉండదన్న టీటీడీ మాజీ ఈఓ అజయ్‌కల్లాం మాటలతోనే శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పునాది పడిందని గుర్తు చేశారు. ఆ తరువాత అనేక నిర్మాణాలు వాకింగ్ ట్రాక్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వ్యాయామం చేసి, వ్యాయామశాలను ప్రారంభించారని వెల్లడించారు. ఈ క్రమంలోనే వేద పాఠశాల నిర్వహణకు అడుగులు పడ్డాయని తెలిపారు. నలుగురితో ప్రారంభమైన వేద పాఠశాల, నేడు దాదాపు 200 మంది విద్యార్థులకు చేరడం దైవ సంకల్పమేనన్నారు. పాఠశాలకు టీటీడీ వేదిక్ యూనివర్సిటీ గుర్తింపు ఇచ్చిందని చెప్పారు. టీటీడీ వేద పారాయణ పథకం కింద అధ్యాపకుల నియామకానికి సహకారం అందించేందుకు టీటీడీ పాలక మండలి ఆమోదం కూడా లభించిందని తెలిపారు. దేశంలోనే కాక, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 25 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద వేద పాఠశాలను తుమ్మలగుంటలో నిర్మించనున్నట్లు తెలిపారు. వేద పాఠశాల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందించాలని ధర్మారెడ్డిని కోరారు. ఉద్యోగ విరమణ అనంతరం వేద పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. మహనీయులు జయేంద్ర సరస్వతి, చిన్నజీయర్ స్వామి వంటి ప్రముఖులు తుమ్మలగుంట వేదపాఠశాలకు విచ్చేసి వేద విద్య అవసరం, ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలగుంట వేద పాఠశాల చైర్‌పర్సన్ చెవిరెడ్డి లక్ష్మి, ప్రిన్సిపల్ బ్రహ్మాజీ శర్మ, వేదిక్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధేశ్యామ్, టీటీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ విభీషణ శర్మ, వేదిక్ యూనివర్సిటీ అధికారులు ముష్టి పవన్, ఫణియాజుల, కేంద్రీయ సంస్కృత విద్యా పీఠం ప్రొఫెసర్ రాఘవన్, తుడా సెక్రటరీ లక్ష్మి తదితరులు ప్రసంగించారు.

రూ.6.93 కోట్లకు చీటీ నిర్వాహకుల ఐపీ

పలమనేరు: గంగవరం మండలం నలసానపల్లికి చెందిన శంకరయ్య, జ్యోతి దంపతులు గ్రామంలో నమ్మకంగా ఉంటూ రూ.10 కోట్ల చీటీ డబ్బుతో ఇటీవల పరారయ్యారు. ఇలా ఉండగా గురువారం వీరు పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ.6.93 కోట్లకు ఐపీ దాఖలు చేశారు. అందులో 105మందికి తాము డబ్బు చెల్లించలేమంటూ విన్నవించారు. ఈ విషయం స్థానికంగా కలకలం రేపింది. దీంతో బాధితులు ఏం చేయాలో అర్థంగాక లబోదిబోమంటున్నారు. ఇప్పటికే పలువురు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పుడు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందినవారు కూడా

శంకరయ్య వద్ద మోసపోయిన వారిలో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, బంగారుపాళెం, చౌడేపల్లితో పాటు కర్నాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు ఉండడం గమనార్హం. అధికారింగా పిటిషన్‌లో 105 మంది దాకా ఉండగా పేర్లు చెప్పని వాళ్లు సైతం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది. చీటీలు కట్టిన వారిలో చాలామంది చిరు వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు తదితరులున్నట్టు తెలుస్తోంది.

కోవిడ్ కారణంగా చీటీ డబ్బులు వసూలు కాలేదట

2014 నుంచి తాము చక్కగా అనధికారిక చీటీలను నిర్వహిస్తూ ఉండేవారమని శంకరయ్య కోర్టుకు తెలిపిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయిరే కోవిడ్ నేపథ్యంలో చీటీలు పాడిన వారు డబ్బు చెల్లించకపోవడంతో లావాదేవీలు అస్తవ్యస్థంగా మారినట్టు అందులో విన్నవించారు.

నాలుగు ప్యాంట్లు, రెండు చొక్కాలు మాత్రమే ఆస్తి

ఇలా ఉండగా తన ఐపీలో తనకు స్థిర, చరాస్తులు ఏమీ లేవని కేవలం నాలుగు ప్యాంట్లు, రెండు చొక్కాలు మాత్రమే ఉన్నాయంటూ పేర్కొనడం గమనార్హం. వీటి విలువ రూ.1000 అని కోర్టుకు తెలిపారు. కట్టు బట్టలున్న వ్యక్తి ఇన్ని కోట్ల చీటీలు ఎలా నిర్వహించాడనేది స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

ONE SITTING
Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
B.Sc Nursing, BPT & Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
Ready to Occupay తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

LEASE
Land for Lease, Opp.Guestline Hotel, Tirupati, Contact Cell: 89780 16742.

PLOTS FOR SALE
తిరుపతి నేషనల్ హైవేకి అనుకొని IIT దగ్గర మరియు ఇసార్ దగ్గర ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే డైరెక్ట్ ఓనర్. 9502774175, 7995992114.

TO-LET
సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ అద్దెకు కలదు. @ మంగళం క్వార్టర్స్‌లో, తిరుపతి RTO ఆఫీస్ దగ్గరలో సంప్ర: ఫోన్ : 8142084239

Services

బంగారం కొనబడును
బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 8886 177 699.

Wanted

సెక్యూరిటీ గార్డ్స్, జీ:10,000,రూం, భోజనం ఫ్రీ ASO & ఫీల్డ్ ఆఫీసర్, జీ: 15,000, తిరుపతి, నెల్లూరులో పనిచేయుటకు కావలెను. ✆ 8904040900, 9989139239.

Wanted Candidates to work for Youtube Channel, Only for Male, Any Degree, Greamspet, Chittoor, 15K, 9 A.M to 7 P.M, ✆ 9908054516.

తిరుపతిలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. మంచి జీతం మరియు అకామిడేషన్ కూడా ఇవ్వబడును. సంప్రదించండి సెల్: 99851 55595.

తిరుపతిలో ప్రముఖ MNC ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు ఏజెన్సీ మేనేజర్స్ కావలెను. Qul: డిగ్రీ, A: 22-40, జీ:15 to 40వేలు. ✆ 8919814561.

Wanted Teachers for Primary & Higher Classes Maths, Computer, Science. Matru Sri School, Railway Colony, Tirupati, ✆ 9440729853.

ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్ : 70756 56208

ప్రముఖ బ్యాంకుల యందు కాంట్రాక్టు/ ఔట్ సోర్స్‌లో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అ:వా:: ను. జీ: 15k-34k. ఇంట్రెస్ట్ ఉన్నవారు డీటేల్స్ వాట్సాప్ చేయండి. ఫోన్ : 6281159171

Wanted Accountant with Tally knowledge for Education Institutions, Tirupati, Contact Cell: 92467 77130.

తిరుపతిలో షోరూం నందు పనిచేయుటకు Receptionist కావలెను. Qul: టెన్త్, ఇంటర్ మరియు Office Boy Qul: 10th, ✆ 99890 33307.

UC Info Tech సంస్థ నందు (15,000/- to 20,000/-) పనిచేయుటకు (వ : 18 to 28 లోపు, Un Married) యువతీ, యువకులు (10th, ఇంటర్, ITI, Dip, PG) ఉచిత వసతి. ఫోన్: 77996 54777, 93805 28568

Job Vacancies in AAC Blocks Plant Near Gudur. Factory Manager, Supervisiors & Operators (ITI Freshers, SSC, Inter, Degree). Cont : 9848267839.

Urgent requirement, B.Sc Nursing, GNM, ANM, Inter, 10 +, Care Takers, (Male & Female) Ex & Freshers. Salary 12k to 22k. Ph :70137 98645, 76708 26890. SSK Home Health Care Agency, Tirupati.

ASRA EYE HOSPITAL (Beside RR Picture Palace, Srikalahasti) is now Recruiting Ophthalmic Assistants, Optometrists, Staff Nurse(ANM/GNM), House Keeping Staff and receptionist. Salaries are Negotiable. Interested Candidates can contact on Ph. No: 7981583055 or Send Resume on asraeyecare@gmail.com

హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899

మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90696 33520.

VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు కావలెను.ఆయా, వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP Dr. Q:5th-Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995984445.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వండి. మా పాఠకులకు కోరేది ఏమిటంటే, ప్రకటనదారు తెలిపే దేనిని క్షుణ్ణంగా చూసి వాటిలో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ. 90/-
CONTACT : 9440166091, 9951602970

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.



మీ ఉన్నతికి శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సాక్షి ద్వారా తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థం ప్రకటనలు ప్రకటించుకోవాలి.

SAKSHI ✆ 99122 20586, 97054 44179
Mail id: tptadvtsakshi@gmail.com